అంబరాన్నంటిన న్యూఇయర్ వేడుకలు

- ఆలయాల ముస్తాబు, దర్శనానికి ప్రత్యేక క్యూ లైన్లు
- కాలనీ,బస్తీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు
- కేకుల కటింగ్.. సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి
- కొనుగోలుదారులతో బేకరీలు, వైన్స్ కిటకిట

రాంనగర్/కవాడిగూడ, డిసెంబరు 31 (ఆంధ్ర జ్యోతి): ముషీరాబాద్, అంబర్‌పేట నియోజక వర్గాల్లో 2025 నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. నియోజకవర్గంలోని ప్రజలు మంగళవారం రాత్రి న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్ల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యే క కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొని సందడి చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నా.. పెద్దా తేడా లేకుండా పాల్గొని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

- బేకరీలు. వైన్ షాపులు, బిర్యానీ హోటళ్ల కొనుగోలుదారులతో రద్దీగా కనిపించాయి. యువకులు టీమ్‌లుగా ఏర్పడి ఇళ్ల ముందు కేక్‌లు కట్ చేసి సందడి చేశారు. మహిళలు ఇళ్ల ముందు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముగ్గులు వేశారు. పలు విద్యా సంస్థలు, వ్యాపార సంస్థల్లో న్యూఇయర్ సందర్భంగా కేక్ కట్ చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.
- రాంనగర్‌లోని శ్రీనివాస షాపింగ్ మాల్‌లో జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో ఆ సంస్థ యజమానులు చెరు పల్లి యాదగిరి, చెరుపల్లి ఆనంద్, చెరుపల్లి అరవింద్ పాల్గొని కేక్ కట్ చేశారు. సిబ్బందితో కలిసి సందడి చేశారు. న్యూ ఇయర్ సందర్భంగా అన్నదానం చేశారు.
- నారాయణగూడలోని శ్రీఆకాష్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో న్యూఇయర్ వేడుకలు జరిగాయి. ఈ సం దర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. కళాశాల డైరెక్టర్ సాయిరెడ్డి, ఈశ్వర్యయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వంశీధర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- కవాడిగూడ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ జి రచనశ్రీ పాల్గొని కేక్‌ను కట్ చేశారు, బీజేపీ రాష్ట్ర నాయకులు జి వెంకటేష్, పరిమళ్‌కుమార్. నియోజకవర్గం కన్వీనర్ ఎం. రమేష్‌రాం, పూసరాజు, డివిజన్ అధ్యక్ష కార్యద ర్శులు ఎంసీ మహేందర్‌బాబు, ఎ. ప్రభాకర్ గంగపత్ర, సీహెచ్ శ్రీనివాస్ ముదిరాజ్, మల్లారెడ్డి, గంట శ్రీను, సలంద్రి దిలీప్‌యాదవ్, శివరాజ్, బొల్ల రమేష్, సుధీర్ పాల్గొన్నారు.


ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా స్టీల్ బ్రిడ్జి మూసివేత


రాంనగర్‌లోని శ్రీనివాస షాపింగ్ మాల్‌లో సిబ్బందితో కలిసి న్యూ ఇయర్ కేక్ కట్ చేస్తున్న యజమాని చెరుపల్లి ఆనంద్ తదితరులు


కవాడిగూడలో బీజేపీ నేతలతో కలిసి కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ



న్యూ ఇయర్ వేడుకల్లో శ్రీ ఆకాష్ జూనియర్ కళాశాల విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఆలయాల ముస్తాబు.. ప్రత్యేక ఏర్పాట్లు

చిక్కడపల్లి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా ముషీరాబాద్, అంబర్‌పేట నియోజక వర్గాల్లోని పలు ఆయాలను పూలు, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. బుధవారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శ నాలకు వచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. చిక్కడపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని న్యూఇయర్ సందర్భంగా పూలతో అ లంకరించారు. భక్తులు శ్రీవారి దర్శనం కోసం ఆలయం లోపలికి వెళ్లడానికి వీలు గా సువర్ణపుష్పార్చన క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీనాథ్‌గౌడ్, ఈట రామాంజనేయులు తెలిపారు.


వెంకటేశ్వరస్వామి గుడి వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

'ఇళ్ల' దరఖాస్తుదారుల వివరాల సేకరణ

చిక్కడపల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారి వివరాలను మూడు రోజులుగా జీహెచ్ఎంసీ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ విజయ్ సేకరించారు. గాంధీన గర్ డివిజన్‌లోని అరుంధతినగర్, సబర్మతినగర్, అన్నానగర్ బస్తీల్లో దాదాపు 240 మంది వివరాలు సేకరించారు. ప్రజాపాలనలో సొంత ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఈసంద ర్భంగా సేకరించినట్లు విజయ్ మంగళవారం తెలి పారు. దరఖాస్తుదారుల ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది, ప్రస్తుతం వారు ఉంటున్న ఇళ్లు ఎవరిది తదితర వివరాలను సేకరించి యాప్‌లో పొందుప ర్చినట్లు తెలిపారు.

యువత డ్రగ్స్, గంజాయి జోలికి వెళ్లొద్దు: ఏసీపీ

చిక్కడపల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా యువత డ్రగ్స్, గంజాయి జోలికి వెళ్లొద్దని చిక్కడపల్లి ఏసీపీ ఎల్. రమేష్ కుమార్ సూచించారు. మంగ ళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లా డుతూ, అనుమతి లేని ప్రదేశాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, అనుమతి లేకుండా హోటళ్లలో మద్యంతో వేడుకలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.


సంజీవరెడ్డిని సత్కరిస్తున్న ఐఎన్‌టీయూసీ నేతలు

ఐఎన్‌టీయూసీ బలోపేతానికి కృషి చేయాలి

- జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి

బర్కత్‌పుర, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : శ్రామికవర్గానికి బలీయమైన గొంతుకైనా ఐఎన్ టీయూసీ బలోపేతానికి కృషి చేయాలని సంఘం జాతీయ అధ్యక్షుడు జీ.సంజీవరెడ్డి పిలుపుని చ్చారు. కార్మికుల హక్కుల కోసం పోరాడే శక్తివం తమైన సాధనగా ఐఎన్‌టీయూసీ నేడు దేశంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. వీఎస్టీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలుపొందిన జీ.సంజీవ రెడ్డిని హైదరాబాద్ ఐఎన్‌టీయూసీ కార్యాల యంలో మంగళవారం ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జలమండలి కాంగార్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ల రాజీరెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ భూమయ్యలు సంజీవరె డ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ప్రజలు సుఖసంతోషాలతో కలిసి ఉండాలి

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



రాంనగర్, డిసెంబరు 31 (ఆంధ్ర జ్యోతి) : ముషీరాబాద్ నియోజక వర్గం ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ నూతన సంవత్సరం 2025 శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో కలిసి ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

'హైదరాబాద్ సిటిజెన్స్ ఫోరం' క్యాలెండర్ ఆవిష్కరణ



హైదరాబాద్ సిటిజెన్స్ ఫోరం, హైదరాబాద్ జిందాబాద్ సంస్థల ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రావు, వీరయ్య, నాయకులు రాజీవ్‌కుమార్, మోహన్‌నాయుడు, సంగీత, గోపాల్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

- (రాంనగర్, ఆంధ్రజ్యోతి)

గ్రేడింగ్ విధానాన్ని యథావిధిగా అమలు చేయాలి: పాపిరెడ్డి

ముషీరాబాద్, డిసెంబరు 31 (ఆంధ్ర జ్యోతి) : రాష్ట్రంలో గ్రేడింగ్ విధాన్ని యధావిధిగా అమలు చేయాలని ట్రస్మా వ్యవస్థాపకులు కందాల పాపిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ట్రస్మా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభు త్వం గత పదేళ్లుగా గ్రేడింగ్ విధానాన్ని అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. బడ్జెట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ట్రస్మా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమాఠ్, అధికార ప్రతినిధి రాంచదర్, సలహాదా రులు అనంత రెడ్డి పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి నెయ్యితో అభిషేకం

ముషీరాబాద్, డిసెంబర్ 31 (ఆంధ్ర జ్యోతి): భోలక్‌పూర్ డివిజన్ దేవునితోట లోని భవానీశంకర్ ఆయంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు ఆధ్వ ర్యంలో అయ్యప్పస్వామికి నెయ్యితో అభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ముఠా జయసింహ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం ఇరుముడితో శబరికి బయలుదేరిన అయ్య ప్ప స్వాములు, గురుస్వాములను ఆయన సన్మా నించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శివముదిరాజ్, శంకర్‌ముదిరాజ్, శంకర్‌గౌడ్, వీరేష్, ప్రవీణ్, అయ్యప్పస్వాములు శ్రావణ్, లలి త్‌కుమార్, హర్షవర్ధన్, రాజు పాల్గొన్నారు.

అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

- ఓబీసీ నేత అంసోల్ లక్ష్మణ్

కవాడిగూడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ను పార్లమెం టులో అవమానపరిచిన కేంద్రహోం శాఖ మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని, నేషనల్ ఓబీసీ మోర్చా కేంద్ర నాయకులు అంసోల్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. అమిత్ షా రాజీనామా చేయాలని, కులగణన చేపట్టాలని ఈవీఎంలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా జరిగిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళ వారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నేషనల్ ఓబీసీ మోర్చా, భారత్ ముక్తి మోర్చా సంయుక్త ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంసోల్ లక్ష్మణ్ మాట్లాడుతూ, అంబేడ్కర్, పూలేలు బహుజనులకు నిజమైన దేవుళ్లని అన్నారు. డీబీ ఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మట్లాడుతూ, అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముక్తి మోర్చా నాయకులు రవీం ద్రమాలీ, డాక్టర్ కుమార్ అన్సార్, రవితేజ, అరుణ్ తదిత రులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు తిరిగి దరఖాస్తు చేసుకొనేందుకు అవకాశం ఇవ్వాలి

అంబర్‌పేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఇంది రమ్మ గృహాలకు దరఖాస్తు చేయడానికి తిరిగి అవకాశం కల్పించాలని అంబర్‌పేట డీఎంసీ మారుతిదివాకర్‌కు బీజే వైఎం సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.యశ్వంత్ వినతి పత్రం సమర్పించారు. మంగళవారం అబిడ్స్‌లోని అంబర్ పేట సర్కిల్ కార్యాలయంలో ఆయన డీఎంసీని కలిసి అంబ ర్‌పేట డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల ఆన్‌లైన్ దరఖాస్తుల వెరి ఫికేషన్‌కు అధికారులు రాకపోవడంతో ప్రజలు అయోమ యానికి గురయ్యారన్నారు. డివిజన్‌లో పేద మధ్య తరగతి ప్రజలు అధికంగా నివసిస్తున్నారని, అందు వల్ల జీహెచ్ఎం సీ సిబ్బంది ఇంటింటికీ వచ్చి ఆన్‌లైన్ వెరిఫికేషన్ చేసేలా ఏర్పాటు చేయాలన్నారు. ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరి వివరాలు ఆన్‌లైన్‌లో చూ పిం చడంలేదని, వారికి తిరిగి అవకాశం ఇవ్వాలని కోరారు.

బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ మహిళా కన్వీనర్‌గా మంజువాణి

చిక్కడపల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ మహిళా కన్వీనర్‌గా ఆర్. మంజువాణిని య మితులయ్యారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అ ధ్య క్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య మంగళవారం ఆమెకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మహిళలు కూడా అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మంజు వాణి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మహిళా గ్రేటర్ కన్వీనర్‌గా బా ధ్యతలు అప్పగించినందుకు కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.లక్ష్మీ, రమా దేవి,పుష్పలత,లతాసింగ్, వెంకటేష్,మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.


ఆర్. కృష్ణయ్య నుంచి నియామకపత్రం అందుకుంటున్న మంజువాణి

శ్రీకృష్ణమందిరంలో అవకతవకలపై విచారణ జరిపించండి

- కేంద్రమంత్రికి అయ్యప్ప స్వాముల వినతి

నల్లకుంట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : బాగ్‌అం బర్‌పేట డివిజన్‌లోని గురువాయురప్ప శ్రీకృష్ణమందిరంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించి మంది రాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలని కోరు తూ ఆలయ పరిరక్షణ కమిటీ అయ్యప్ప స్వాములు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం అయ్యప్ప స్వాములు మల్లం పేట సతీష్ ముదిరాజ్, తవిటి వెంకటేష్ ముదిరాజ్, శివకు మార్‌గుప్తా, మురుగన్, అచ్చిని మహేష్ విలేకరులతో మాట్లాడారు. ఆలయంలో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ట్రస్ట్ పూర్తిగా విఫలమైందని వారు ఆరోపిం చారు. పూజల పేరుతో భక్తుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని, వీటికి సంబ ంధించిన లెక్క పత్రాలు ఉండడం లేదని ధ్వజమెత్తారు. ఈ విషయంపై భక్తులు ఆలయ కమిటీని ప్రశ్నిస్తే ఇది కేరళకు చెందిన మందిరం అని దురుసుగా సమాధానం ఇస్తున్నారని పేర్కొన్నారు.


కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించిన అయ్యప్ప స్వాములు

బాలిక అదృశ్యం


సాయికీర్తన

అంబర్‌పేట, డిసెంబరు 31 (ఆంధ్ర జ్యోతి) : ఫోన్‌ను ఎక్కువగా ఎందుకు చూస్తున్నావని తల్లిదండ్రులు మందలించ డంతో మనస్తాపం చెంది ఓ బాలి క అంబర్‌పేట పీఎస్ పరిధిలో అదృశ్య మైంది. సీఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. గోల్నాక న్యూమారుతినగర్ నివాసి విజయ్ కుమార్తె జోగి సాయికీర్తన (11) సీతాఫల్‌మండి లోని ఉస్మానియా మోడల్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతోంది. విజయ్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా, భార్య ప్రైవేట్ ఉద్యోగం చే స్తోంది. కొద్ది రోజులుగా సాయికీర్తన ఫోన్‌ను ఎక్కువగా ఉపయోగిస్తోంది. ఇదే క్రమంలో గత నెల 28వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో సాయికీర్తన ఇం ట్లో ఫోన్ చూస్తుం డగా తల్లిదండ్రులు మందలించారు. దీంతో సాయి కీర్తన ఎవరికీ చెప్పకుండా రాత్రి 9 గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయింది. బాలిక కోసం పలుచోట్ల వెతి కినా ఆచూకీ లభించలేదు. దీంతో తల్లిదండ్రులు అంబర్‌పేట ఠాణాలో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బీఎంఈయూ నేతలు

క్యాలెండర్ ఆవిష్కరణ

రాంనగర్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): హెచ్ఎంసీ భాగ్యనగర్ మునిసిపల్ ఎంప్లా యీస్ యూనియన్ (బీఎంఈయూ) ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెం డర్ ఆవిష్కరణ మంగళవారం యూనియన్ ప్రధాన కార్యాలయంలో జరిగింది. యూనియన్ అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి హన్రిఫ్, వ ర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్‌లు క్యాలెండర్‌ను ఆవిష్క రించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పెంటయ్య, అడిషనల్ జనరల్ సెక్రటరీ పాండు, జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ అధ్యక్షుడు రవి, వివిధ జోన్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

'చిత్రపురి'లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

- ఆమ్ ఆద్మీపార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

కవాడిగూడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): చిత్రపురి కాలనీలో జరి గిన అవినీతి అక్రమాలలో గతంలో కోఆపరేటివ్ అధికారులుగా పనిచేసిన అందరికీ సంబంధాలు ఉన్నాయని, వారందరిపై చర్యలు తీసుకొని కాల నీవాసులకు న్యా యం చేయాలని తెలంగాణ ఆమ్ ఆద్మీపార్టీ రాష్ట్ర కన్వీ నర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ కోరారు. చిత్రపురి కాలనీ వాసులకు న్యాయం చేయాలని కోరుతూ సినీ నిర్మాత, డైరెక్టర్, ఫిలిం డివిజన్ ప్రజానాట్య మండలి కార్యదర్శి మద్దినేని రమేష్‌బాబు, ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్‌ను పార్టీ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజే శారు. ఈసందర్భంగా దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ, త్వరలోనే రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పార్టీలను పిలిచి చిత్రపురి కాలనీలో జరిగిన అక్రమాలపై చర్చించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. కార్య క్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు విజయమల్లంగి, ఆమ్ ఆద్మీపార్టీ మహిళా వింగ్ ప్రధాన కార్యదర్శి యమునాగౌడ్, డాకర్ వింగ్ అధ్యక్షులు డాక్టర్ లక్షనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గళ గంభీరుడు కొంగర జగ్గయ్య

చిక్కడపల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వాచకంలో స్పష్టత గళంలో గాంభీర్యం నటనలో సహజత్వం ప్రదర్శించే కొంగర జగ్గయ్య తెలుగు సిని మాకు వరం అని ప్రముఖులు పేర్కొన్నారు. మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వ ర్యంలో మంగళవారం త్యాగరాయగానసభలో ప్రముఖ నటుడు కొంగర జగ్గయ్య 88వ జ యంతి సందర్భంగా ఆయన పేరిట ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. శ్రీకృష్ణరాయబారం పౌరాణిక నాటకంలో శయన దృశ్యం ప్రదర్శనలో నటించిన కిషోర్‌కుమార్, శ్రీనివాస్, సురేంద్రనాథ్‌లకు ప్రతిభాపురస్కారాలు బహూకరించిన ముఖ్యఅతిథి, ప్రముఖ కవి టీవీ స్వామి మాట్లాడుతూ పౌరాణిక పద్యనాటకాలు తెలుగు సంస్కృతి భాషా సంపద అన్నారు. సాహితీకిరణం పత్రిక సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు అధ్యక్షత వహించిన సభలో సంస్థ అధ్యక్షుడు రామచంద్రరావు స్వాగతం పలుకగా కార్య దర్శి కవి రఘుశ్రీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.


బి లేన్‌లో వర్షపు నీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ పద్మావెంకట్ రెడ్డి తదితరులు

పైప్‌లైన్ ఏర్పాటుతో వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

రాంనగర్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): బాగ్‌అంబర్‌పేట డివిజన్ డీడీ కాలనీలో బి లేన్‌లో రూ. 55 లక్షల వ్యయంతో కొత్తగా నిర్మిస్తున్న వర్షపు నీటి పైప్‌లైన్‌తో గత అనేక ఏళ్లుగా బి లేన్ వాసులు ఎదుర్కొంటున్న వర్షపు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం కానున్నదని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. మంగళవారం స్థానిక కార్పొరేటర్ డి పద్మావెంకట్‌రెడ్డితో కలిసి వర్షపు నీటిపైప్ లైన్ నిర్మాణ పనులను ఎమ్మెలే ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, స్థానికులకు భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పైప్‌లైన్ నిర్మాణం చేపట్టాలని, నిర్మాణం సమయంలో ఎప్పటికప్పుడు మట్టిని తొలగించి స్థానికుల రాకపోకలకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొ రేటర్ బి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ బాగ్‌అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్,, శ్రీరాము లు ముదిరాజ్, బీజేపీ రాష్ట్ర నాయకులు పి గోవర్దన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.